క్లుప్తంగా

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్



శ్రీనివాస్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

చిట్యాల: మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన చీమల శ్రీనివాస్‌ను నకిరేకల్ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన బీసీ సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, లాల్ కృష్ణ, జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు అల్లి వేణు యాదవ్, అర్రూరి లక్ష్మీనారాయణ, ఎడ్ల మహాలింగం యాదవ్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితుడు

కట్టంగూర్ : మండలంలోని ముత్యాలమ్మగూడెం, మాణిక్యాలమ్మగూడెం, సవ్వళ్లగూడెం, బిల్లంకానిగూడెం, తూర్పుబాయిగూడెం గ్రామస్తులు మంగళవారం రేణుకా ఎల్లమ్మ పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్యాలమ్మగూడెం వద్ద ఉన్న రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఆలయ పూజారి శ్రీనివాసశర్మ అమ్మవారికి కల్యాణం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు బోనాలను అందంగా అలంకరించి నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పటేల్ రఘుపతిరెడ్డి, గాజనబోయిన నర్సింహ, యాదయ్య, నిమ్మనగోటి వెంకటప్రసాద్, నర్సింహ్మ, మన్నెం ఆంజనేయులు, పులకరం అంజయ్య ఉన్నారు.


దర్వేశిపురం ఆలయంలో ఏసీ సులోచన పూజలు



పూజలు చేస్తున్న ఏసీ సులోచన

కనగల్: మండల పరిధిలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వద్ద మంగళవారం ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ అన్నెపర్తి సులోచన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు శాతం, సమయపాలన, ఆలయ ఖాతా వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు శ్రవణాచారి, దామెదర్ రావు సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య, కూసం ఉపేందర్‌రెడ్డి తదితరులున్నారు.

పాఠశాల సందర్శన



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చిట్యాల: మండలంలోని ఏపూరు జెడ్పీహెచ్ఎస్‌ను మంగళవారం చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యా బోధన, నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈఓను ఆ పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కైసర్ సబీహ, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, చంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సయ్య, వాహీద్, లీలావతి, వెంకన్న, సీఆర్‌పీ జయకాంత్ పాల్గొన్నారు.

వైభవంగా ఏకాదశి మహాయజ్ఞం

కట్టంగూర్ : మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి ఆలయంలో మంగళవారం కార్తీక మాసం ఉత్పన్న ఏకాదశి సందర్భంగా మహాయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ కనకదుర్గ అమ్మవారికి, లక్ష్మీనారాయణస్వామి, శివలింగాలకు పూజలు చేశారు. కార్యక్రమంలో బండారు అరుణ్‌కుమార్, రెడ్డిపల్లి సైదులు, కార్తీక్, రాపోలు లక్ష్మి, మూడుదడ్ల అండాలు, దోరెపల్లి పద్మ, మిట్టపల్లి సంపతమ్మ, కాపుగంటి రాజ్యం, ఇందిరమ్మ, రాజ్యలక్ష్మి, భిక్షమమ్మ, ప్రవళిక, ఎల్లమ్మ, ధనమ్మ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

- ఘనంగా రాజ్యాంగ దినోత్సవం
- అంబేద్కర్ విగ్రహాలకు నివాళి



నల్లగొండలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

నల్లగొండ టౌన్: రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత పలువురు వక్తలు అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అంతటా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ కార్యాలయ ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి ఆర్.దుర్గయ్య, డెమో తిరుపతిరెడ్డి, టీఎన్జీఓ జిల్లా కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో....

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దొడ్డి కొమరయ్య భవన్‌లో రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో నల్ల మహేష్, గుండాల నరేష్, మహేష్, కార్తీక్, రాము, తరుణ్, రఘువరణ్, నాగయ్య, సాయి, హనుమంతు, శంకర్, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని మాస్టర్స్ స్కూల్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అధ్యక్షుడు కాశం నరేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కట్టెల శివకుమార్, కొండేటి నరేష్‌కుమార్, చింత యాదగిరి, అల్వాల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో..

నల్లగొండ: భారత ఆహార సంస్థ కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ ఏజీఎం డాక్టర్ రాఘవేంద్ర సింగ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ అధికారులు ప్రసాద్, రఘుపతి, బిల్లా శ్రీనివాసరావు, కాశిరెడ్డి, పవన్, కుసుమ, బీ.రాము, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలసిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ లకుమాల మధుబాబు అన్నారు. మంగళవారం మాల మహానాడు జిల్లా కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంద యాదగిరి, నామ చక్రవర్తి, లింగం పిచ్చయ్య, అన్నిమల లింగస్వామి, అన్నిమల్ల డిండిప్రసాద్, బోగిరి రామకృష్ణ, ముసుకు పృథ్వీ, జక్కనితీష్, ముడుసు భిక్షం పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకం

నల్లగొండ టూటౌన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలు స్ఫూర్తిదాయకమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ ఎస్సీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, పిల్లి రామరాజుయాదవ్, పోతెపాక సాంబయ్య, కన్మంత రెడ్డి శ్రీదేవిరెడ్డి, చింతా ముత్యాల్‌రావు, మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు.

ప్రజలు దేశానికి వెన్నెముక

రామగిరి(నల్లగొండ): ప్రజలు దేశానికి వెన్నెముక అని జలసాధన సమితి వ్యవస్థాపకులు దుచ్చర్ల సత్యనారాయణ అన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పొలిటికల్ సైన్స్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సముద్రాల ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవికుమార్, పొలిటికల్ సైన్స్ ఇంఛార్జీ ఆదె మల్లేశం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు వెంకట్‌రెడ్డి, డాక్టర్ అనిల్, శివరాణి, ఎన్‌సీసీ అధికారి సుధాకర్, సిఓఈ బి. నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ మునిస్వామి, డాక్టర్ వెల్దండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో భారత రాజ్యాంగ దిన్సోతవాన్ని మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గుర్రం కోటేష్ గజ్జెల మల్లికార్జున్, కొండ మీది గోవింద్‌రావు, చిరుమర్తి రాజు, నరేష్, నక్క మహేష్ పాల్గొన్నారు.

చిట్యాలలో విద్యార్థుల ర్యాలీ

చిట్యాల: రాజ్యాంగ దినోత్సవాన్ని పట్టణంలోని ఠాగూర్ స్కూల్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆ స్కూల్ విద్యార్థులు రెండు వందల మీటర్ల జాతీయ పతాకంతో పట్టణంలోని జాతీయ రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆ స్కూల్ ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయులు నమ్ముల ఆనంద్‌కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీం. ఎం.ధనలక్ష్మీ, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, మాధవి, జుబేధా, మౌనిక, ప్రస్తన్న పాల్గొన్నారు.

తిప్పర్తి : రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో లొడంగి వెంకన్న,బండి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంతోపాటు ఆదర్శ పాఠశాలలో, తమ్మడపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, పీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చల్లం పాండురంగారావు, మాలమహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య, పందుల రాములుగౌడ్, కొడిచర్ల శేఖర్, పగడాల రఘు, ఈద అభి, సందీప్, చరణ్, అజయ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



డీఎంహెచ్ఓ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యోగులు



చిట్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



రాజ్యాంగ దినోత్సంలో పాల్గొన్న ఎఫ్‌సీఐ ఉద్యోగులు

విద్యావ్యవస్థ దశ దిశను మార్చుదాం

- విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



మాట్లాడుతున్న ఆకునూరి మురళి



విద్యాకమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న సైదులు

రామగిరి(నల్లగొండ): తెలంగాణ విద్యావ్యవస్థ దశ దిశను మార్చడానికి చేయి చేయి కలపాలని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. మంగళవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ విద్యా తీరుతెన్నులపై అధ్యాపకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వార్షిక పరీక్ష విధానం కంటే సెమిస్టర్ విధానం వల్ల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని అటానామస్ కళాశాలలు విశ్వావిద్యాలయాలుగా మారనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, చారకొండ వెంకటేష్, జ్యోత్స్న శివ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.ఉపేందర్, అధ్యాపకులు డా.వెల్దండి శ్రీధర్, సుధాకర్, నాగరాజు, వెంకట్ రెడ్డి, అనిల్, శంకర్ పాల్గొన్నారు.

విద్యా కమిషన్ చైర్మన్‌కు వినతుల వెల్లువ

నల్లగొండ: ప్రీప్రైమరీ తరగతులను అంగన్‌వాడీలో కలపొద్దని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిని కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్కా శ్రీనివాసా చారి, పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు బడుగు అరుణ, నర్రా శేఖర్ రెడ్డి, వడ్డ రాజు, నలపరాజు రాజు వెంకన్న, ఎడ్ల సైదులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

నల్లగొండ: ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించాలని కోరుతూ డీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యాశాఖ కమిషనర్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఖుర్షిద్‌మియా, ప్రధాన కార్యదర్శి పి.వెంకులు, రాహెల్‌కుమారి, డి.గణేష్, బి.వెంకటేశం, ఎం.నాగయ్య, పి.ఏడుకొండలు, టి.వెంకటేశ్వర్లు, వై.మోహన్‌రావు ఉన్నారు.

పాఠశాల క్రీడలకు నిధులు కేటాయించాలని..

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ పాఠశాలల క్రీడలకు అధిక నిధులు కేటాయించేలా ప్రభుత్వానికి సూచించాలని కోరుతూ ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకుడు బొమ్మపాల గిరిబాబు మంగళవారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతిపత్రం అందజేశారు.

హిందీ బోధన ఆరు పీరియడ్లు చేయాలని..

రామగిరి (నల్లగొండ): హిందీని తెలంగాణ విద్యా విభాగంలో సెకండరీ విద్యకు 6నుంచి 10 తరగతుల వరకు వారానికి 6 పీరియడ్లు చేయాలని కోరుతూ పండిత పరిషత్ అధ్యక్షుడు ఎం.డి. యూసుఫుద్దీన్ మంగళవారం విద్యాకమిషన్ చైర్మన్ మురళికి వినతిపత్రం అందజేశారు.

కార్పొరేట్ విద్యను నియంత్రించాలి

నల్లగొండ రూరల్: ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి కార్పొరేట్ విద్యను నియంత్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులుగౌడ్ మంగళవారం విద్యా కమిషన్ చైర్మన్ ఆకుల మురళికి వినతిపత్రం అందజేశారు. ఉచిత విద్యను అందించేందుకు సరైన సూచనలు, అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు.

ప్రజా ప్రభుత్వంలో పనులన్నీ పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



కొట్టాలలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ: తలపెట్టిన ప్రతి పనిని ప్రజా ప్రభుత్వంలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శివన్నగూడలో రూ.20లక్షలతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం, కొట్టాలలో రూ.15లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖుదాబాక్షపల్లి, రాంరెడ్డిపల్లి, శివన్నగూడ గ్రామాల్లో భూములు కోల్పోయిన రైతులకు ఉపాధి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెన్నమనేని రవీందర్‌రావు, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, రాందాసు శ్రీనివాస్, పాశం సురేందర్‌రెడ్డి, మేతరి యాదయ్య, రాపోలు యాదగిరి, మేకల జగన్మోహన్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్, కల్లెం జైపాల్‌రెడ్డి, కంచుకట్ల సుభాష్ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు ప్రారంభం

నాంపల్లి : మండలంలోని దేవత్‌పల్లి మీదుగా షర్బాపురం గ్రామం వరకు రూ.4.35కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డును మంగళవారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు రూ.15లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఆర్ డీఈ నర్సింహారెడ్డి, ఏఈ సతీష్‌రెడ్డి, ఎంపీడీఓ మేరి స్వర్ణకుమారి,తహసీల్దార్ దేవసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామచంద్రయ్య, పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, ఏవీ రెడ్డి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ పాఠశాలల అభివృద్ధికి కృషి



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : అంగన్‌వాడీ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ప్రజా పాలన- ప్రజా వజ్రోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గానికి ప్రభుత్వం నుంచి అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు, డీఈలు నర్సింహ్మ, మహేష్, ఏపీఓ రాంమోహన్, ఏఈలు జమీల్, నవీన్, ఉపేందర్, నాయకులు నంధ్యాల వెంకట్‌రెడ్డి, చెవుగోని రవి ఉన్నారు.

కంటి ఆపరేషన్లకు 40మంది తరలింపు

నకిరేకల్ : ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి సహకారంతో పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో మంగళవారం ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. 40మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారందరినీ ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు పంపించారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చౌగోని రజితా శ్రీనివాస్‌గౌడ్ ,నాయకులు పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి ఏసుపాదం, లింగాల వెంకన్న, కొండ వెంకన్న,శ్యాం తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా అరుణ

చిట్యాల: మండలంలోని ఆరెగూడెం గ్రామ యూపీఎస్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు బడుగు అరుణ టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఇటీవల నార్కట్‌పల్లిలో జరిగిన ఆ సంఘం జిల్లా సభలో ఎన్నికైనట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షురాలుగా అరుణ ఎన్నిక పట్ల ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, ప్రధానకార్యదర్శి గడగొజు సతీష్, సంఘం సభ్యులు యాదయ్య, రామలింగయ్య, జానకి, చంద్రశేఖర్, శ్రీరాములు, రఘు, రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు.

నల్లబ్యానర్‌తో నిరసన

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్‌లో నల్లబ్యానర్‌తో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కందాల ప్రమీలా, వంటేపాక వేంకటేశ్వర్లు,సాకుంట్ల నర్సింహ్మ, కృష్ణ, ఆదిమళ్ల సుధీర్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన

మర్రిగూడ: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మర్రిగూడ చౌరస్తా వద్ద కార్మికులు రోడ్లపై కూర్చొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సల్వోజు రామలింగాచారి, మట్టం భాగ్యమ్మ, మంజుల, జయమ్మ, సునీత, కౌసల్య, యాదమ్మ, సైదాబేగం, ఊరిపక్క లింగయ్య, వంపు ముత్తమ్మ, రమణమ్మ, రామచంద్రం పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు

కేతేపల్లి: రైతులు వరిపంట కోసిన అనంతరం కొయ్యలను కాల్చొద్దని కేతేపల్లి ఏవో బి.పురుషోత్తం సూచించారు. వరి కొయ్యలను కాల్చివేయటం వల్ల కలిగే అనర్థాలపై మంగళవారం కేతేపల్లిలోని రైతు వేదిక భవనంలో రైతులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బాలరాజు, ఉమేష్, పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలు

మర్రిగూడ: మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో అధికారులు ప్రజాపాలన విజయోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాతా బృందంచే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి.చినమునయ్య, డీటీ జూటూరు తారకరామన్, పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

కనగల్: ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని శైలజ మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వమే చూసుకుంటుందని పిల్లల తల్లితండ్రులు గురుకులాలకు పంపిస్తే 48మంది పేద పిల్లలను పొట్టన బెట్టుకున్నారన్నారు. కష్టాలు వచ్చాయని పిల్లలు ఆత్మహత్యలు చేసుకోవద్దని నిబ్బరంగా ఉండాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు తలారి పరమేష్, రామచంద్రపురం మాజీ సర్పంచ్ మల్లేపల్లి అనిల్ కుమార్, రాము, సాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

తిప్పర్తి : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని రాజుపేటలో ఈజీఎస్ నిధులు రూ.3లక్షతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ముత్తినేని శ్యాంసుందర్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, బద్దం సుధీర్, జాకటి మోషె, వెంకట్రాంరెడ్డి, వడాల జానయ్య, వెంకన్న, బత్తిని మట్టయ్య, షేక్ అబ్దుల్‌రహీం, అలీ, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్ఎం సుశీల పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్రం



సదస్సులో మాట్లాడుతున్న నారి ఐలయ్య

చండూరు(గట్టుప్పల్) : ఉపాధి హామీ పథకానికి కేంద్రం నిధులు తగ్గిస్తూ నీరుగారుస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య విమర్శించారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం చేతివృత్తుదారుల మండల సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సదస్సులో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి మల్లేశం చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు కర్నాటి వెంకటేశం, సీఐటీయూ నాయకులు నగేష్ ,గీత సంఘం నాయకులు పెదగాని నరసింహ, రైతు సంఘం మండల నాయకులు శ్రీనివాస్ , అచ్చిన బీరప్ప, జేరుపోతుల ధనంజయ గౌడ్, వల్లూరు శ్రీశైలం, రబ్బాని చంద్రయ్య, టేకుమట్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాలపై హర్షం



మాట్లాడుతున్న పానుగోటి చొక్కారావు

నల్లగొండ టూటౌన్ : దివ్యాంగుల సంక్షేమ శాఖకు డిసెంబర్ 2వ తేదీలోగా కమిషనర్‌ను నియమిచాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడాన్ని హర్షిస్తున్నట్లు ఏబీసీబీ, డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు తెలిపారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సంక్షేమ శాఖకు కమిషనర్‌ను నియమించాలని ఎనిమిది సంవత్సరాలుగా అనేక సార్లు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తి చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగికి అదనపు బాధ్యతలు ఇవ్వడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకించామని, ప్రభుత్వాలు మా అభ్యర్థనను పెడ చెవిన పెట్టి వికలాంగుల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. సమావేశంలో డ్వాబ్ కోశాధికారి పరమేశ, డ్వాబ్ హైదరాబాద్ అధ్యక్షుడు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

రామగిరి(నల్లగొండ): వరంగల్‌లో నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీల్లో జరిగే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఏఎల్) రాష్ట్ర ద్వితీయ మహాసభల పోస్టర్ మంగళవారం నల్లగొండ జిల్లా కోర్టులో లాయర్లు ఆవిష్కరించారు. రాష్ట్ర నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, సీనియర్ న్యాయవాది మునగాల నారాయణరావు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో ఐఏఎల్ ముందుండి పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిరిగిరి వెంకట్‌రెడ్డి, గిరి లింగయ్యగౌడ్, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్ట అనంతరెడ్డి, బొమ్మరబోయిన వెంకన్న, ఐఏఎల్ నాయకులు గుండె వెంకటేశ్వర్లు, పల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్. లింగాచారి, శంకరయ్య, నజీరుద్దీన్, సత్తయ్య, ప్రవీణ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, ఆవుల ప్రేమ్ సుందర్, బరిగెల నగేష్, చందా యాదయ్య, అన్నపూసల ఐలయ్య, వెంకటేశ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేస్తున్న గుమ్మల మోహన్‌రెడ్డి

నల్లగొండ రూరల్: గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింగ్‌బట్ల హైస్కూల్‌లో రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యతో శంకుస్థాపన చేశారు. పాఠశాలలో వాటర్ ప్లాంట్ మరమ్మతు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసాని లింగస్వామి గౌడ్, బొమ్మ గోని సత్యనారాయణ గౌడ్, బొమ్మ గోని సైదులు గౌడ్, తిరుమల సత్యనారాయణ, పుట్ట రాకేష్, బడుపుల లింగయ్య,సొప్పరి నరసింహ,రాపోలు రాధాకిషన్,జెల్ల రాజు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకంపై అవగాహన

చండూరు : రైతులు పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని చండూరు ఏఓ చంద్రిక సూచించారు. రసాయన ఎరువుల వాడకంపై బంగారిగడ్డ గ్రామ రైతు వేదికలో మంగళవారం రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రైతులు డీఏపీకి బదులుగా పీఎస్‌బీ (భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా) లేదా కాంప్లెక్స్ ఎరువులను వాడాలని సూచించారు. పంట కోసిన తర్వాత వరికొయ్యలను కాల్చొద్దన్నారు. దీనివలన మనుషులకు ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు వస్తాయని తెలిపారు. భూమిలో ఉండే సారం తగ్గడం, భూసారాన్ని పెంచే సూక్ష్మజీవులు చనిపోతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు , రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

కనగల్: కాంగ్రెస్ పార్టీతోనే పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రాంచంద్రరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల వద్ద, ఎస్టీ కాలనీలోని నిర్మించే సీసీ రోడ్లు, డ్రెయినేజీ, శేరి లింగోటం గ్రామంలో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రం, లచ్చుగూడెంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అదేవిధంగా జి యడవల్లి ఉన్నత పాఠశాలలో సీసీ రోడ్డు, మరుగుదొడ్ల నిర్మాణానికి గడ్డం అనూప్‌రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, కెసాని వెంకట్‌రెడ్డి, కూసుకుంట్ల రాజిరెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, ఎండీ హఫీజ్, కారింగు సతీష్, కరీముల్లా, దశరథ పాఠశాల హెచ్ఎం దొడ్డి విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

కేతేపల్లి: మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి అన్నారు. గంజాయి, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనర్థాలు, వాటి నిర్మూలన, సైబర్ నేరాలపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మాదక ద్రవ్యాలకు ఎలా బానిసలు అవుతారనే అంశంపై కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో కేతేపల్లి ఎస్ఐ శివతేజ, పాఠశాల ప్రిన్సిపాల్ మమత పాల్గొన్నారు.